క్లుప్తంగా

ఏకగ్రీవంగా ఎన్నిక


రామారావు శర్మ


బాలచంద్ర శర్మ

నల్లకుంట: తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి (టీబీఎస్ఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గంప రామారావు శర్మ, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి బాలచంద్ర శర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణా రావు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. జిల్లాలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టీబీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, అక్కినేపల్లి పురుషోత్తమ రావు, ప్రతినిధులు అక్కినేపల్లి వెంకటేశ్వర రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దేవులపల్లి కుమారి తదితరులు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

'మార్వాడీల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి'


వెంకట్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ ఆర్థిక అస్థిత్వంపై గుజరాత్, రాజస్థాన్ మార్వాడీల అధిపత్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాలని బహుజన్ లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ పిలుపునిచ్చారు. బాగ్‌లింగంపల్లిలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జిల్లాలతో పాటు హైదరాబాద్ కేంద్రంగా వ్యాపారం పేరిట వచ్చిన మార్వాడీలు స్థానిక ప్రజల ఆర్థిక బలహీనతలను ఆసారగా చేసుకుని బంగారం, భూములను తాకట్టు పెట్టుకుని ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రజా గాయకుడు గోరేటి రమేశ్, తెలంగాణ శ్యామ్‌ల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన


వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది

కాచిగూడ: కాచిగూడలోని సీసీ ష్రాఫ్ మెమోరియల్ ఆసుపత్రి, నందిని రమేశ్ గాంధీ పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. రోగులకు పలు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి జనరల్ మేనేజర్ ఎ.సోమారెడ్డి, వైద్యులు రూపేందర్, శశాంక్, కోమల్, క్యాంపు కోఆర్డినేటర్స్ నరేందర్, వి.నాగరాజు, శివశంకర్, సోలంకే విలాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'నందోత్సవం'

నల్లకుంట: కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆదివారం(నేడు) ప్రశాంత్‌నగర్‌లో గల కుసుమహరనాథ ఆశ్రమంలో 'నందోత్సవం' నిర్వహించనున్నట్లు ఆశ్రమ కార్యవర్గ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం రాధాకృష్ణులు, కుసుమహరులకు ప్రత్యేక పూజలు, 10 నుంచి రాత్రి 8 గంటల వరకు 'నందోత్సవం' ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రీకృష్ణుడి మురళీ సంకీర్తనా రూపంలో గానం చేసి కృష్ణభగవానుడి కృపకు పాత్రులు కావాలని కోరారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

పుస్తక రచన అభినందనీయం


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ సత్యనారాయణ తదితరులు

అంబర్‌పేట: ఎలక్ట్రానిక్ యుగంలో చిన్నారులు పుస్తక పఠనాన్ని విస్మరిస్తున్నారని, అందుకు భిన్నంగా మాస్టర్ నైతిక్ పుస్తకాన్ని రచించడం అభినందనీయమని ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి అన్నారు. తన మునిమనమడు మాస్టర్ నైతిక్ రచించిన 'గమ్యం నేను, అమ్మ, నా పెద్ద స్వప్నం' పేరిట రచించిన పుస్తకాన్ని బాగ్‌అంబర్‌పేటలోని సీఈ కాలనీలో పలువురి సమక్షంలో శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సత్యనారాయణ, కాలనీ ఉపాధ్యక్షుడు సుధాకర్‌రావు, ప్రతినిధులు సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, బి.శేఖర్‌రెడ్డి, రాపోలు సుదర్శన్, కందిమళ్ల సావిత్రి, విజయలక్ష్మి, ఉషా తదితరులు పాల్గొన్నారు.


కృష్ణాష్టమి వేడుకల్లో కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి



శ్యామ్‌మందిర్‌లో దర్శనానికి బారులు తీరిన భక్తులు


జవహర్‌నగర్‌లో పూజల్లో బీఆర్‌ఎస్ నేత నగేశ్‌ముదిరాజ్, మెరుగు శ్రీనివాస్‌యాదవ్, బోయిన కిషన్‌యాదవ్

వైభవంగా కృష్ణాష్టమి

ఆలయాల్లో ప్రత్యేక పూజలు | ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు


గోపిక వేషధారణలో శ్రీయాన్వి






చిన్నికృష్ణుడు కాల్వ సంవేద్

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం


గోపిక వేషధారణలో యోక్షిత


న్యూరామాలయం ప్రాంగణంలోని కృష్ణ మందిరంలో పుష్పార్చన


కుసుమ హరనాథ ఆశ్రమంలో..


మంచాల విరించి


ఎం.సమన్విత


కాచిగూడ వీరన్నగుట్ట పై శ్యామ్‌మందిర్‌లో ..


అమెరికా చిన్నారులు శ్రీరామ్, ఆద్యకు సత్కారం

'హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి'


మాట్లాడుతున్న ప్రొఫెసర్ శ్రీనివాసులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన ఎస్సీ నేతకాని కులానికి చెందిన సల్లూరి మల్లేశ్ హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రొఫెసర్ కే శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాపు కులానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడని మల్లేశ్‌పై కక్ష గట్టిన యువతి తల్లిదండ్రులు నైనాల రాజిరెడ్డి, బాబాయి నైనాల మల్లారెడ్డి, కుట్రదారుడు దమన్నపేట చంద్రయ్య కాల్ డేటాను బయట పెట్టాలన్నారు.అలాగే ఈ కేసులో నిందితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న జగిత్యాల డీఎస్పీని నేర విచారణ అధికారి బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బాధితుడు సల్లూరి మల్లేశ్ నుంచి రూ. 20 లక్షలు తీసుకున్న నైనాల రాజిరెడ్డి, మల్లారెడ్డి ఆస్తులను జప్తు చేయాలని కులాంతర వివాహాల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.చక్రధర్ రావు, న్యాయవాది వి.రఘునాథ్, ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, ప్రొఫెసర్ వెంకట దాసు మారేడు, అప్పం చంద్రశేఖర్, ప్రొఫెసర్ ఎం.స్వామి దాసు, కుల నిర్మూలన సంఘం నాయకులు లక్ష్మీ నాగేశ్వర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి


నివాళులర్పిస్తున్న గౌతంరావు, బీజేపీ నేతలు

అంబర్‌పేట: బాగ్‌అంబర్‌పేట రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో దివంగత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయి వర్ధంతిని బీజేపీ నేతలు శనివారం నిర్వహించారు. బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు హాజరై వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు నాగరాజు చారి, అజయ్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, జి.మల్లేశ్, అచ్చిని రమేశ్, చుక్కా జగన్, కె.చంద్రశేఖర్, ఈఎస్ దనుంజయ, బాలు పాల్గొన్నారు.

రేపు గానసభలో అవార్డుల ప్రదానం



చిక్కడపల్లి: శృతిలయ ఫౌండేషన్, సీల్‌వెల్ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 18న ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు వ్యవస్థాపక కార్యదర్శి ఆమని తెలిపారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను శనివారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. త్యాగరాయ గానసభలో సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

నియామకాలు

కాచిగూడ: తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గుమ్మడి క్రాంతి కుమార్‌ను జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత నియమించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ కలిసి శనివారం కవితను మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జాగృతి అధినాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు నగరంలో అన్ని కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా అందరి సహకారంతో ముందుకెళ్తానని పేర్కొన్నారు.

ముషీరాబాద్: తెలంగాణ జాగృతి క్రిస్టియన్, మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా రాంనగర్‌కు చెందిన జి.డేవిడ్ నియామకమయ్యారు. ఈ మేరకు జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం డేవిడ్‌కు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డేవిడ్ కవితకు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. జాగృతిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని డేవిడ్ తెలిపారు.


ఎమ్మెల్సీ కవితకు మొక్క ఇస్తున్న క్రాంతి కుమార్


కవితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న డేవిడ్

అన్నదానం


అన్నం వడ్డిస్తున్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: చిక్కడపల్లిలోని వేంకటేశ్వర స్వామి ఆలయ కమాన్ వద్ద శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని శనివారం అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్ కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వినయ్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మైనంపల్లి ట్రస్ట్ చైర్మన్ బద్ద మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవుల లోకేశ్ యాదవ్, మర్రిశెట్టి నర్సింగరావు, జగదీష్, బాబురావు, బాలకృష్ణ యాదవ్, పవన్ చంద్ర, పాండు, శివ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కొరివి కృష్ణస్వామికి ఘన నివాళి

కాచిగూడ: నగర మేయర్‌గా, జర్నలిస్ట్‌గా కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అందించిన సేవలు చిరస్మరణీయమని అఖిల భారత ముదిరాజ్ సంఘం జాతీయ నాయకుడు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. కృష్ణస్వామి జయంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి పూల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ కులాలను ఐక్యం చేసి బీసీ మహాసభ ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు సురేశ్ ముదిరాజ్, సుదర్శన్ ముదిరాజ్, రవీందర్, సామ పృథ్వీరాజ్, ప్రకాశ్, సాయికిరణ్, రాజేందర్, రమేశ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సేవా పురస్కారాల ప్రదానం


రామరావును సేవా పురస్కారంతో సత్కరిస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: శ్యామల ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రముఖులను శనివారం సేవా పురస్కారాలతో సత్కరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మార్గరేట్, సీనియర్ జర్నలిస్ట్ బి.రామరావు, శ్యాముల్ జేమ్స్ తదితరులను సత్కరించారు. ఈ సందర్భంగా శ్యామల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్యామల ఇశ్రాయల అబ్రం మాట్లాడుతూ.. ప్రపంచ శాంతిని నెలకొల్పేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి రీ క్రియేషన్ సెంటర్ నాయకులు ఐనాల త్రినాథ్, ఐసీసీ అధ్యక్షుడు శ్యామల జోసెఫ్, తెలంగాణ బార్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు వై. శ్రీనివాసాచారి, శ్యాముల్ దేవరాజ్, శ్యామల ఇశ్రాయల్ తదితరులు పాల్గొన్నారు.

18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి


మాట్లాడుతున్న బాలరాజ్ గౌడ్ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను ఈనెల 18న చిక్కడపల్లిలోని కల్లు కంపౌండ్‌లో నిర్వహించనున్నట్లు గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వందలాది కల్లుగీత సొసైటీలు మూతపడ్డాయని తక్షణమే తెరిపించాలన్నారు. అలాగే ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ట్యాంక్‌బండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, పెండింగ్ ఎక్స్‌గ్రేసియాను చెల్లించాలని 25 శాతం వైన్స్, బార్లు, కల్లు గీత సొసైటీలకు కేటాయించాలని కోరారు. కోకపేటలో గౌడ ఆత్మగౌరవ భవన్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, ఎస్.దుర్గయ్య గౌడ్, బైరు శేఖర్, బడే సాప్, సింగం నాగేశ్వర్ గౌడ్, బాలగోని వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం దారుణం

ఉస్మానియా యూనివర్సిటీ: వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మండి పడ్డారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని భోసి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ


సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదినం సందర్భంగా రాంనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు రావులపాటి మొజేస్ ఆధ్వర్యంలో సామాజిక సేవలో భాగంగా 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా రాంనగర్ చౌరస్తాలో శనివారం విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ హాజరై అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేయిన్‌కోట్లు..

ముషీరాబాద్: ముషీరాబాద్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శివముదిరాజ్ రేయిన్‌కోట్లను శనివారం పంపిణీ చేశారు. ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, టి.సోమన్, భిక్షపతియాదవ్, శ్రీనివాస్, జావిద్‌ఖాన్, సదా, వెంకటేశ్వర్‌రావు, మోహిన్, మురళీధర్ పాల్గొన్నారు. అలాగే అఖిల్‌షా దర్గాలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, మైనార్టీ కమిటీ నాయకులు ఖదీర్, మహ్మద్ ఆలీ, జావిద్‌ఖాన్ ముఠా గోపాల్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకులు మున్వర్‌చాంద్, అక్లక్‌హుస్సేన్, అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు బల్లా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి: చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయ ఆవరణలో బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నేత మిద్దె సురేశ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ బర్త్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడారపు రాకేశ్‌కుమార్ విద్యార్థులకు పండ్లు, నోటు బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు శ్రీకాంత్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, ఆనంద్‌కుమార్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.


నగర కేంద్ర గ్రంథాలయంలో నోట్ బుక్కులు పంపిణీ చేస్తున్న రాకేశ్‌కుమార్, మిద్దె సురేశ్


రేయిన్‌కోట్లు అందజేస్తున్న శివముదిరాజ్

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010463222